క్లుప్తంగా

ఉన్నత లక్ష్యంతో చదవాలి


లక్ష్మీ చేతనను సన్మానిస్తున్న డీటీసీ మీరా ప్రసాద్

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని జిల్లా ఉప రవాణాశాఖ కమిషనర్ ఈ. మీరా ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం నగర శివార్లలోని ఊటుకూరు వద్ద నున్న జిల్లా ఉప రవాణాశాఖ కమిషనర్ కార్యాలయంలో తన తల్లిదండ్రులు ఇవ్వల సత్యనారాయణ, ఇవ్వల భారతి జ్ఞాపకార్థం పదోతరగతి ఫలితాల్లో స్టేట్ సెకండ్ టాపర్‌గా 596 మార్కులు సాధించిన విద్యార్థిని లక్ష్మీ చేతనను సన్మానించి నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ఎంవీఐ శివప్రసాద్, ఏఎంవీఐ లక్ష్మీ ప్రసన్న, ఏవో ప్రకాశ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఖేలో ఇండియాలో స్వప్నప్రియకు స్వర్ణపతకం

కడప ఎడ్యుకేషన్: ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించిన ఖేలో ఇండియా విశ్వ విద్యాలయ మహిళల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో బారువ స్వప్నప్రియ 87 కేజీల విభాగంలో స్వర్ణపతకం సాధించింది. ఈ పతకంతో యోగివేమన విశ్వ విద్యాలయానికి ఒక బంగారు పతకం, 3 కాంస్య పతకాలు లభించాయి. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయ వైస్ చాన్స్‌లర్, క్రీడా బోర్డు చైర్మన్ ఆచార్య చింతా సుధాకర్, కుల సచివులు ఆచార్య వెంకటసుబ్బయ్య, ప్రధానాచార్యులు ఆచార్య రఘునాథరెడ్డి, క్రీడా విభాగ అధిపతి, క్రీడల కార్యదర్శి కొవ్వూరు రామసుబ్బారెడ్డిలు విజేతలకు వారి శిక్షకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కౌలు రైతులకు పంట రుణాలు మంజూరు చేయాలి

– కౌలుదారుల సంఘం అధ్యక్షుడు కాటమయ్య

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: కౌలు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంట రుణాలను మంజూరు చేయాలని ఏపీ కౌలుదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాటమయ్య పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని హోచిమన్ భవన్‌లో కౌలు రైతుల సంఘం జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కౌలు రైతుల సంఖ్య ఎక్కువగా ఉందని సాగు రైతుల్లో 80 శాతం కౌలు రైతులే పంటలు పండిస్తున్నారని తెలిపారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులను మంజూరు చేసి భూ యజమానితో సంబంధం లేకుండా రైతు భరోసా, పంట రుణాలను ఇవ్వాలన్నారు. ఆకాల వర్షాలకు నష్టపోయిన కౌలు రైతులకు పంటల బీమాను మంజూరు చేయాలన్నారు రాయితీతో ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, యంత్ర పరికరాలు పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంవి సుబ్బారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్య, నాయకులు మనోహర్ రెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ జనగణన చేపట్టకపోతే కేంద్రంపై పోరాటం

– ఏపీ బీసీ సంక్షేమ సంఘం నేతలు

కడప రూరల్: బీసీ జనగణ చేపట్టకపోతే కేంద్రంపై పోరాటా చేస్తామని ఏపీ బీసీ సంక్షేమ సంఘం నేతలు తెలిపారు. శుక్రవారం స్థానిక ఆ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగారు నాగయ్య యాదవ్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ జనగణనను చేపట్టాలన్నారు. అందుకోసం జాతీయ స్థాయిలో అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే చట్ట సభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం తక్షణం బిల్లును ప్రవేశపెట్టాలన్నారు. ప్రత్యేకంగా కేంద్ర మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సుంకేసుల ఖాదర్‌బాషా, గువ్వల మధుసూధన్‌రావు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : ప్రజలకు హానికరమైన ప్లాస్టిక్ నిషేధాన్ని పూర్తిగా నిషేధించాలని ఆర్టీసీ అధికారులు డిల్లీశ్వరరావు, ట్రాఫిక్ మేనేజర్ కన్యాకుమారి తెలిపారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్యనియంత్రణ మండలి ఆదేశాల మేరకు కడప ఆర్టీసీ బస్టాండులో కళాజాతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాతా బృందం ప్లాస్టిక్ వాడకం వల్ల ప్రజలకు తెలియకుండానే కాలుష్య ఉచ్చులో చిక్కుకుపోతున్నారన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. ప్లాస్టిక్ నీటిలో వేస్తే కరగదని, భూమిలో సైతం కలవదన్నారు. కాల్చితే దాని నుంచి డయాక్సిన్లు, ఫ్యూరాన్ అనే విష వాయువులు వెలువడతాయన్నారు. దీనివల్ల ప్రజలకు ఊపిరితిత్తుల వ్యాధులు, శ్వాసకోస సంబంధిత వ్యాధులు, కేన్సర్ బారిన పడతారన్నారు. ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని..జ్యూట్ సంచులను వినియోగించాలని పిలుపునిచ్చారు. కళాజాత బృందం సభ్యులు భాగ్యలక్ష్మి, హరి, వేణు, నీరజ, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

శిల్పారామానికి నూతన హంగులు


శిల్పారామంలో స్విమ్మింగ్‌పూల్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి తదితరులు

కడప కల్చరల్ : కడప శిల్పారామానికి కొత్త హంగులు కల్పించనున్నారు. విశాఖపట్టణం శిల్పారామంలాగా అధునాతన స్విమ్మింగ్‌పూల్‌ను కడప శిల్పారామంలో కూడా నిర్మించేందుకు రంగం సిద్ధమైంది. శిల్పారామాల రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి శుక్రవారం సాంకేతిక నిపుణులతో కలిసి కడప శిల్పారామాన్ని సందర్శించారు. విశాఖపట్టణం కాంట్రాక్టర్ రమేష్ బెహర్, సూపరింటెండెంట్ ఇంజినీరు బలరామిరెడ్డితో కలిసి శిల్పారామానికి వచ్చారు. స్విమ్మింగ్‌పూల్ నిర్మించాల్సిన ప్రదేశం కోసం పలుచోట్ల పరిశీలించారు. గెస్ట్‌హౌస్ సమీపంలోని స్థలాన్ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సీఈఓ శ్యామ్‌సుందర్‌రెడ్డి మాట్లాడుతూ కడపతో పాటు పులివెందుల, అనంతపురం శిల్పారామాల్లో కూడా ఇదే విధంగా స్విమ్మింగ్ పూల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తొలి విడతగా ఇటీవల విశాఖపట్టణం శిల్పారామంలో స్విమ్మింగ్‌పూల్ నిర్మించామని, దానికి విశేషమైన ఆదరణ లభిస్తోందన్నారు. అదే ఉత్సాహంతో ఇక్కడ కూడా మంచి ఆదరణ లభిస్తుందని భావిస్తూ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తక్కువ సమయంలో శిల్పారామాన్ని అందంగా, అధునాతనంగా అన్ని ఆకర్శణలు సౌకర్యాలతో నిర్మించి కడప నగర వాసులకు మంచి కానుకగా అందిస్తామని తెలిపారు. ప్రధానంగా చిన్న పిల్లలు బాగా ఆనందిస్తారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో శిల్పారామాల రాష్ట్ర ఏఓ మునిరాజు, కడప ఏఓ శివప్రసాద్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులతో నగరాభివృద్ధి


స్టాండింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ సురేష్ బాబు

కడప కార్పొరేషన్: కడప నగరాన్ని ఆధునిక పద్ధతులు ఉపయోగించి అభివృద్ధి చేయాలని మేయర్ కె. సురేష్ బాబు తెలిపారు. శుక్రవారం సాయంత్రం కార్పొరేషన్ కార్యాలయంలోని తన చాంబర్‌లో నిర్వహించిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. విస్తరణ పూర్తయి అభివృద్ధి చేస్తున్న రాజీవ్ మార్గ్, వై జంక్షన్, అన్నమయ్య సర్కిల్, మాసాపేట సర్కిళ్లలో మంచి ఆర్కిటెక్చర్ ఉపయోగించి పైలాన్లు నిర్మించాలన్నారు. 46వ డివిజన్ దర్గా మిట్టలో రూ.21.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపారు. 49వ డివిజన్ రాయలపంతులపల్లెకు హైవే నుంచి రోడ్డు నిర్మించుటకు రూ.22.80 లక్షలు మంజూరు చేశారు. బ్యూటిఫికేషన్‌లో భాగంగా కేసీ కెనాల్ రోడ్ విస్తరణ పనులు జరుగుతున్న దృష్ట్యా సీసీ కాలువ నిర్మించుటకు రూ.48.50 లక్షలు మంజూరు చేశారు. మున్సిపల్ కార్మికులకు కొబ్బరినూనె సరఫరాకు రూ.23.23 లక్షలు వినియోగించాలని తీర్మానించారు. మున్సిపల్ మైదానంలో 60 రోజులపాటు ఎగ్జిబిషన్ నిర్వహించుటకు వేలం నిర్వహించగా, అందులో రూ.15.75 లక్షలకు హెచ్చుపాట పాడిన ఎస్‌ఎస్ హ్యాండ్‌లూమ్ హ్యాండీక్రాఫ్ట్స్ ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌కు టెండర్‌ను ఆమోదించారు. కార్పొరేషన్ పరిధిలో నో పార్కింగ్ ఏరియాల్లో నిలిపి ఉంచిన వాహనాలను, రోడ్డు మార్జిన్ల వెంబడి నిలిపి ఉంచిన, ఉపయోగించని వాహనాలను ఎత్తివేయుటకు ప్రత్యేకంగా టోయింగ్ వాహనాన్ని కొనుగోలు చేసేందుకు టెండర్లు ఆహ్వానించారు. హార్టికల్చర్ విభాగంలో పచ్చదనం, సుందరీకరణ పనుల్లో మొక్కలు నాటడం, పాదులు చెయ్యడం, కలుపుమొక్కలు తొలగించడం, నీరు పట్టడం, గడ్డి తొలగించడం వంటి పనులు చేయుటకు మెప్మా టౌన్ లెవెల్ ఫెడరేషన్‌కు రోజుకు రూ.400 చొప్పున నెలకు 12 మంది కార్మికులకు 11 నెలలకు రూ.15,84,000 చెల్లించేందుకు అంగీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, స్టాండింగ్ కమిటీ సభ్యులు షఫీ, ప్రమీలారాణి, శిరీష, డీసీపీ సంజీవ్ కుమార్, ఎస్ఈ రత్నాల రాజు, డీఈఈలు, ఆర్ఓలు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థ 5వ డివిజన్ కార్పొరేటర్ బండి జయమ్మ, బండి ప్రసాద్‌ల కుమారుడు జగన్ వివాహ వేడుకకు మేయర్ సురేష్ బాబు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. స్థానిక సీఎస్ఐ సెంట్రల్ చర్చిలో జరిగిన వివాహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జులు హాజరయ్యారు.

ప్రతి పౌర్ణమికి సత్యనారాయణస్వామి వ్రతం

కడప కల్చరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఇకపై ప్రతి పౌర్ణమికి శ్రీ సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు ఏప్రిల్ 22న తిరుమల తిరుపతి దేవస్థానాల అనుబంధ సంస్థ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా ఈ మేరకు ప్రకటించారు. ఇందులో భాగంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ప్రతి జిల్లాలో ఎంపిక చేసిన ఒక వైష్ణవాలయంలో ప్రతినెలా పౌర్ణమి నాడు శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాన్ని నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. ధర్మ ప్రచార పరిషత్ జిల్లాశాఖలు నిర్వహణ బాధ్యత స్వీకరిస్తుండగా స్థానిక ధార్మిక సంఘాలు, అర్చక సంఘాలు నిర్వహణలో భాగస్వామ్యం కానున్నాయి. వైఎస్సార్ జిల్లా కేంద్రమైన కడప నగరంలో ఈనెల 4వ తేదీన పౌర్ణమిని పురస్కరించుకుని గడ్డిబజారులోని బాలాజీ ఆలయంగా పేరుగాంచిన శ్రీ లక్ష్మిసత్యనారాయణస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు విజయ్‌భట్టర్ ఆధ్వర్యంలో ఆదివారం పౌర్ణమిని పురస్కరించుకుని ఉదయం 7.30 గంటలకు సామూహికం సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించనున్నారు. ప్రముఖ ఆగమ శాస్త్ర పండితులు, తిరుపతి వేదిక్ యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజేష్‌భట్టర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించనున్నారు. స్థానికంగా ధర్మప్రచార పరిషత్ ప్రతినిధి గోపిబాబు ఏర్పాట్లు చేస్తున్నారు.

హజ్ యాత్రతో జన్మధన్యం

కడప కల్చరల్: హజ్ యాత్ర చేసిన ప్రతి ముస్లిం తన జన్మ ధన్యమైనట్లు భావిస్తారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మసాయక్ బోర్డు అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ జకావుద్దీన్ హుసేనీ అన్నారు. శుక్రవారం స్థానిక రవీంద్రనగర్‌లోని బుఖారియా మసీదులో పవిత్ర హజ్ యాత్రకు వెళ్లనున్న ప్రభుత్వ ఖాజీ సయ్యద్ సిరాజుద్దీన్ బుఖారిని ఆయనతోపాటు పలువురు సత్కరించారు. హజ్ యాత్రికులకు ప్రభుత్వ సహకారం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు సయ్యద్ నూరుల్లా హుసేనీ ఖాద్రి, కోశాధికారి సయ్యద్ జహరుల్లాహుసేనీ, మత గురువులు, ముస్లిం ప్రముఖులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పబ్లిక్ లీగల్ నోటీసు
2023 మే 31వ తారీఖున జారీ చేసిన జవాబు నోటీసు

వైఎస్.ఆర్. జిల్లా, బద్వేలు వాస్తవ్యులు ఇంటి నెంబరు. 11/46-1, మెయిన్ బజారు నివాసి అయిన బచ్చు శేషయ్య కుమారుడు బచ్చు సురేష్ బాబుగారు ఇచ్చిన సూచనల మేరకు 2023, మే నెల 31వ తారీఖున సాక్షిపేపరులో శ్రీ ఎం. సుధాకర్ బాబ్జి గారు అడ్వకేటు, కడప, వారు తన క్లైంటు చెంచిరెడ్డి గారి ఓబుల్‌రెడ్డి గారి తరుపున జారీ చేసిన పబ్లిక్ నోటీసుకు జవాబు (రిప్లై) నోటీసు ఏమనగా!

నా క్లైంటు చెంచిరెడ్డి ఓబుల్‌రెడ్డి గారికి 2015 నవంబర్ నెల 3వ తారీఖున ఏలాంటి అగ్రిమెంటు షెడ్యూలు ఆస్తి గురించి వ్రాసి ఇవ్వలేదు. ఏలాంటి పైకము సదరు ఓబుల్‌రెడ్డి నుండి తీసుకొనలేదు. నా క్లైంటుని సంతకం సదరు అగ్రిమెంటుపైన ఫోర్జరీ (Forgery) చేసి అక్రమ లాభార్జన కోసం నా క్లైంటుని సదరు ఆస్తి కొట్టేయాలని దురుద్దేశ్యంతో (Forgery) ఫోర్జరీ అగ్రిమెంటును సృష్టించి తప్పుడు దావాను గౌరవ కడప 4వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో దాఖలు చేసి, నా క్లైంటు ఇతరులకు అమ్మకుండా ఇంజెంక్షన్ ఉత్తర్వులు కోరినప్పటికీ సదరు గౌరవ 4వ అదనపు జిల్లా జడ్జి కోర్టు వారు ఇంత వరకు ఏలాంటి ఇంజక్షన్ ఉత్తర్వులు జారీ చేయ్యలేదు. అయితే సదరు ఓబుల్ రెడ్డి వారి అనుచరులతో కలిసి నా క్లైంటుని ఆస్తి కాజేయ్యాలని దురుద్దేశ్యంతో ఉన్నారు. రావున నా క్లైంటుదు సదరు ఫోర్జరీ (Forgery) అగ్రిమెంటును Scientific Examination(hand writing Expert) చేతిప్రాత పరిశోధనకు పంపమని కోర్టుద్వారా కోరియున్నారు. మరియు క్రిమినల్ కంప్లైంట్ కూడా దాఖలు చేయ్యగా వల్లూరు పోలీసు స్టేషన్ లో Crime No.227/2022 గా రిజిస్టర్ చేసి ఉన్నారు. నా క్లైంటుదు ఇదువరలో 2022, ఆగస్టు నెల 12వ తారీఖున, 1) కలమల్ల పెద్ద దస్తగిరి, 2) కలమల చిన్న దస్తగిరి, 3) కలమల ఖాదర్ బాషా, 4) కలమల రాములకు అమ్మకూఫుతూ అగ్రిమెంటు వ్రాయించి ఉన్నారు. సదరు అగ్రిమెంటుకు అలస్యం చేయుటకు అందరు కలిసి ప్రయత్నిస్తున్నారు.

కావున సదరు ఆస్తిపైన నా క్లైంటునికి సర్వ హక్కులు కలవు. కావున సదరు ఓబుల్‌రెడ్డి కి ఏలాంటి హక్కు, సంబంధం ఈ ఆస్తిపైన లేవు అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

అడ్వ: ఎం. సురేష్ కుమార్, వై.ఎస్. ఉమాబాయి న్యాయవాదులు, కడప. సెల్: 9440673996

శిల్ప కళాఖండాలను కాపాడుకుందాం!


రక్షణ లేని శిల్పాలను పరిశీలిస్తున్న చరిత్ర పరిశోధకులు ఈమని శివనాగిరెడ్డి తదితరులు

కడప కల్చరల్ : వైఎస్సార్‌జిల్లా అపురూపమైన శిల్ప సంపదతోపాటు తెలుగు రాష్ట్రాల్లో మరెక్కడా లేనన్ని శాసనాల ఖిల్లాగా పేరు పొందిందని, ఆ కోవలో మరి కొన్ని శిల్పాలను రక్షించాల్సిన అవసరం ఉందని పురావస్తు పరిశోధకులు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన సాక్షితో మాట్లాడుతూ జిల్లాలోని పెండ్లిమర్రి మండలం వేయి నూతుల కోన శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో 16వ శతాబ్దానికి చెందిన అపురూపమైన శిల్పాలను పరిశీలించామన్నారు. స్థానిక పురావస్తు అభిమానులు, చరిత్రకారులు తవ్వా ఓబుల్‌రెడ్డి, చింతకుంట శివారెడ్డి సమాచారం మేరకు తాము ఈ క్షేత్రాన్ని సందర్శించామన్నారు. ఈ క్షేత్రం అత్యంత పురాతనమైనదని, విజయనగర చక్రవర్తి అచ్యుత దేవరాయలు 1530–42లో ఇక్కడి శ్రీ నరసింహస్వామి అమ్మవారి ఆలయాలను నిర్మించారన్నారు. కాలక్రమంలో ఈ క్షేత్రం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఆలయాన్ని జీర్ణోద్ధరణ చేశారన్నారు. ఆ సమయంలో 400 సంవత్సరాల నాటి ఆలయ స్తంభాలను విడదీశారని, ఇందులో నిర్లక్ష్యం చోటుచేసుకోవడంతో అపురూపమైన శిలా స్తంభాలు విరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం వాటినైనా ఆలయ ప్రాంగణంలో సక్రమంగా పెట్టకుండా దిబ్బల పాలు చేశారని ఆయన వాపోయారు. విజయనగర శిల్పకళా శైలికి ప్రతీకలుగా నిలిచిన ఈ స్తంభాలపై నరసింహస్వామి, చెంచులక్ష్మి, ఆంజనేయుడు, సప్తతాళ భంజనం, శేషశాయి, హంస శిల్పాలు చరిత్రను ప్రాధాన్యతను నేటికీ చాటుతున్నాయన్నారు. అక్కడేగల అచ్యుత రాయల శాసనం కూడా రక్షణ లేకుండా ఉండడాన్ని తప్పుబట్టారు. ఈ అపురూపమైన జాతి వారసత్వ సంపదను రక్షించి వాటికి అవసరమైన మరమ్మత్తులు చేసి అదే ప్రాంగణంలో భక్తుల సందర్శనార్థం ఉంచాలని లేదా మ్యూజియానికి చేర్చి సంరక్షించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పూర్వ అటవీశాఖ అధికారి చంద్రమోహన్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ శిల్పారామాల ప్రత్యేక అధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న ఉపాధి కల్పనాధికారి సురేష్‌కుమార్

కడప కోటిరెడ్డిసర్కిల్ : నిరుద్యోగ యువత జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి అందెల సురేష్ కుమార్, జిల్లా నైపుణాభివృద్ధి సంస్థ మేనేజర్ టి.నాగార్జున, సి–డ్యాప్ జేడీఎం వేణుమాధవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో నిరుద్యోగులకు జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువత మొదట వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి నెలా మొదటి శుక్రవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లొమా, ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు పలు కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. అవకాశాన్ని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలన్నారు. 508 మంది విద్యార్థులు జాబ్‌మేళాకు హాజరు కాగా, వారిలో అర్హత, అనుభవాన్ని బట్టి 161 మందిని వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్‌ఎస్‌డీసీ ఇన్‌చార్జి శివ ప్రసాద్, జేఈఓ దోనప్ప, సి.డ్యాప్ పృథ్వితేజ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి


క్రీడాకారులకు సర్టిఫికెట్స్ అందజేస్తున్న స్టెప్ సీఈఓ సాయి గ్రేస్

కడప ఎడ్యుకేషన్: క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహించాలని స్టెప్ సీఈఓ సాయి గ్రేస్ అన్నారు. వేసవి సెలవుల్లో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంపు శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమాన్ని కడప డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టెప్ సీఈఓ సాయి గ్రేస్ హాజరై విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్, సర్టిఫికెట్స్‌ను సమ్మర్ క్యాంపు ఇన్‌చార్జులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో చదువుతో పాటు క్రీడలను కూడా అలవరచుకోవాలన్నారు. క్రీడలలో రాణించి వారికి చదువులో ప్రత్యేక కోటా ఉందన్నారు. చదువుతూ ఉత్తమ క్రీడాకారులుగా దేశానికి సేవలందించాలన్నారు. కార్యక్రమంలో డీఎస్ఏ చీఫ్ కోచ్ ఏవీపీ అమృత్‌రాజ్ కోచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

వైవీయూ అభివృద్ధికి ప్రభుత్వ సహకారం

కడప ఎడ్యుకేషన్: యోగివేమన విశ్వ విద్యాలయం సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ అడ్వైజర్ అజయ్ కల్లం, ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయరెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ పూనం మాలకొండయ్య, రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రారెడ్డిలు హామీ ఇచ్చారని వైవీయూ వీసీ ఆచార్య చింత సుధాకర్ తెలిపారు. విశ్వ విద్యాలయ నూతన ఉప కులపతిగా బాధ్యతలను చేపట్టిన ఆచార్య చింతా సుధాకర్ శుక్రవారం విజయవాడలో రాష్ట్ర ఉన్నతాధికారులను విడివిడిగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి వైవీయూ ఉపకులపతిగా నియమించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. విశ్వ విద్యాలయ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. వైవీయూకు రావాల్సిన నిధులు విడుదల చేయాలని, భవిష్యత్తులో విశ్వ విద్యాలయం ప్రగతి కోసం నిధులను ఇచ్చి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కులసచివులు ఆచార్య వైఎస్ వెంకటసుబ్బయ్య, పరీక్షల నియంత్రణ అధికారి ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేజీ సెట్ 2కే 23 ఫలితాలు విడుదల


మాట్లాడుతున్న మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి

కడప ఎడ్యుకేషన్: కడప కేఎస్ఆర్ఎంలో మే 1వ తేదీన నిర్వహించిన కేజీసెట్– 2కే23 పరీక్షా ఫలితాలను శుక్రవారం కందుల గ్రూపు విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి(నాని) విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్‌లో ప్రతిభ ఉండి ఇంజినీరింగ్ చేయాలనే నిరుపేద విద్యార్థులకు ఈ సెట్ చక్కటి అవకాశం అన్నారు. ప్రతిభ గల విద్యార్థులకు తమ వంతు ప్రోత్సహం కల్పించి తీర్చిదిద్దడమే లక్ష్యం అన్నారు. విద్యార్థులకు ఉచిత విద్య, ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తామన్నారు. కేజీసెట్ పరీక్షలకు రాయలసీమ నుంచి మంచి స్పందన లభించిందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీఎస్ఎస్‌మూర్తి, కేఎల్ఎం మహిళా కళాశాల ప్రిన్సిపాల్ రత్నమ్మ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ప్రేమ్‌కుమార్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

బదిలీలు కాకుండా అడ్డదారుల్లో ప్రయత్నాలు?

కడప ఎడ్యుకేషన్: ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉద్యోగుల బదిలీలలో భాగంగా ఇంటర్మీడియట్ శాఖకు సంబంధించి కొంతమంది నాన్ టీచింగ్ సిబ్బంది కొన్ని ఉద్యోగ సంఘాల పత్రాలను సాకుగా చూపుతూ బదిలీ కాకుండా ఆదే స్థానంలో కొనసాగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. వీరు సంఘ నాయకులుగా నియామకం చేసేందుకు సంబంధింత సంఘ బాధ్యులు ఎంటుంటి ఎన్నికల నోటిఫికేషన్‌గాని, నామినేషన్లుకు సంబంధించిన రెజల్యూషన్ గానీ ఏమాత్రం లేకుండా ఎన్నికల విధి విధానాలను పాటించకుండా కొంత మంది సంఘ నాయకులు డబ్బులు తీసుకుని సంఘానికి సంబంధించి లెటర్స్‌ను ఇచ్చినట్లు తెలిసింది. సంబంధిత ఇంటర్ నాన్ టీచింగ్ సిబ్బంది ఈ బదిలీల్లో ఆ లెటర్స్‌ను సాకుగా పెట్టి ఉన్నచోటే కొనసాగించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. ఈ విషయంలో ఇంటర్ విద్యాశాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలా ఎవరైనా ఉద్యోగ సంఘ నాయకుల పత్రాలను పెట్టి ఉంటే విచారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SHRIRAM Finance)
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచ్ : డోర్ నెం. 4/620, మొదటి అంతస్తు, గాంధీ రోడ్, ప్రొద్దుటూరు–516 360, కడప జిల్లా.

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యన్‌సియల్‌టి బెంచ్–2 చెన్నై వారి ఉత్తర్వు తేది.09-11-2022 ప్రకారము పూర్వము శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో కలుపబడి తరువాత శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడి) మరియు (మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ ఫైనాన్స్ లేఖ తేది.30-11-2022 ప్రకారం అనుమతిపొంది శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్చబడినది). కంపెనీల చట్టం 2013 నందు రిజిష్టరు కాబడి మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్ చేపట్టుటకు రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా నందు రిజిస్ట్రేషన్ కాబడి ఉన్నది. కంపెనీ యొక్క రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీతలు ఈ క్రింద తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించబడిన తేదీన డిమాండు నోటీసు జారీ చేయడమైనది.
బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది.29-05-2023న లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా: 1) షంషేర్‌ఖాన్ పఠాన్, తండ్రి: మహబూబ్ అలీ, వయస్సు: 56 సంగలు, నివాసము : డోర్ నెం. 5/402, వెంకోబారావు వీధి, కడప. 2) పఠాన్ షకీల భవమ్, భర్త: షంషేర్‌ఖాన్, వయస్సు: 53 సంగలు, నివాసము : డోర్ నెం. 5/402, వెంకోబారావు వీధి, కడప. 3) పి. షేక్ సుల్తాన్ భాషా, తండ్రి: పి. షేక్ గులామ్ గౌస్ పీర్, వయస్సు: 45 సంగలు, నివాసము : డోర్ నెం. 21/429, పీరస్వామి ముంది వీధి, షాలీమార్ స్టూడియో, కడప.
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము : రూ.52,77,705/- (అక్షరాలా యాభై రెండు లక్షల డెబ్బైఏడు వేల ఏడువందల ఐదు రూపాయలు మాత్రమే), లోన్ అకౌంట్ నెంబరు : PRDTRTF1806300002. డిమాండ్ నోటీసు తేది : 30-01-2022.

స్థిరాస్తుల వివరములు

ఆస్తి వివరములు : షెడ్యూలు -1 : వైఎస్‌ఆర్ జిల్లా, కడప రిజిస్ట్రేషన్ జిల్లా, కడప అర్బన్ సబ్ జిల్లా, కడప సిటీ మరియు మునిసిపల్ కార్పొరేషన్, ట్రంక్ రోడ్ ఇంటీరియర్ వార్డ్ నెం. 10 నందు కొనుగోలు చేసిన ఇంటి డోర్ నెం. 10-1041, సర్వే నెం. 30/2బి/1ఎ1కు హద్దులు: తూర్పు: ఎస్.ఎం.బి. జమీల్ ఇల్లు, పడమర: పబ్లిక్ రోడ్, ఉత్తరం: షేక్ సౌకత్ అలి ఆస్తి, దక్షిణం: శంషేర్ ఇల్లు. ఈ స్థలములో తూర్పు నుండి పడమరకు ఉత్తరం వైపు 29 అడుగులు లేదా 8.84 మీటర్లు, తూర్పు నుండి పడమరకు దక్షిణం వైపు 28 అడుగులు లేదా 8.54 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణంకు తూర్పు వైపు 14.5 అడుగులు లేదా 4.42 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణంకు పడమర వైపు 13.4 అడుగులు లేదా 4.11 మీటర్లు కలిపి మొత్తం 44.33 చ.గ.లు మరియు అందులో నిర్మిస్తున్న జింక్ షీట్ రూఫ్‌డ్ ఇంటికి కొలతలు తూర్పు నుండి పడమరకు 24 అడుగులు లేదా7.32 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణం వైపు 14.5 లేదా 4.42 మీటర్లు కలిపి మొత్తం గ్రౌండ్ ఫ్లోర్ 348 చ.అ. విస్తీర్ణము గల స్థలము అన్ని ఫిక్చర్స్ మరియు సకల సౌకర్యాలు మరియు సదుపాయాలతో గల ఆస్తి.
షెడ్యూలు -2 : వైఎస్‌ఆర్ కడప జిల్లా, కడప రిజిస్ట్రేషన్ జిల్లా, కడప అర్బన్ సబ్ జిల్లా, కడప సిటీ మరియు మునిసిపల్ కార్పొరేషన్, కడప టౌన్, సర్వే నెం. 30/2బి/1ఎ1, వార్డు నెం.10, ప్రతాప్‌సంఘ్ల వీధి (బెల్లం మండి వీధి), ఇంటీరియర్ ఏరియా హౌస్‌లో పాత డోర్ నెం. 10-84, కొత్త డోర్ నెం.10-397కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: చముదురు జనార్ధన్ రాజా యొక్క ఇల్లు, పడమర: ఇబ్రహీంసాబ్ ఇల్లు, ఉత్తరం: పెద్దలబ్బి సయ్యద్ సాబ్ యొక్క ఇల్లు, దక్షిణం: ప్రతాప్ సంఘ్ల వీధి. ఈ స్థలంలో తూర్పు నుండి పడమరకు ఉత్తరం వైపు 13 అడుగులు లేదా 3.96 మీ.లు., తూర్పు నుండి పడమరకు దక్షిణం వైపు 16 అడుగులు లేదా 4.88 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణంకు తూర్పు వైపు 42 అడుగులు లేదా 12.80 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణంకు పడమర వైపు 38.5 అడుగులు లేదా 11.74 మీటర్లు కలిపి 64.84 చ.గ.లు మరియు అందులో నిర్మిస్తున్న మద్రాస్ టెర్రాస్‌డ్ బిల్డింగ్‌లో గ్రౌండ్ ఫ్లోర్ అంతస్తుకు కొలతలు తూర్పు నుండి పడమరకు 13 అడుగులు లేదా 3.96 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణం వైపు 30 లేదా 9.15 మీటర్లు కలిపి మొత్తం390 చ.అ.లు మరియు అందులో నిర్మించిన మొదటి అంతస్తులోని జింక్ షీట్ రూఫ్‌డ్ ఇంటికి కొలతలు తూర్పు నుండి పడమరకు 13 అడుగులు లేదా 3.96 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణం వైపు 20 లేదా 6.10 మీటర్లు కలిపి మొత్తం 260 చ.గంల విస్తీర్ణము అందులోని అన్ని ఫిక్చర్ మరియు సకల సౌకర్యాలు మరియు సదుపాయాలతో గల ఆస్తి.
షెడ్యూలు -3 : వైఎస్‌ఆర్ కడప జిల్లా, కడప రిజిస్ట్రేషన్ జిల్లా, కడప అర్బన్ సబ్ జిల్లా, కడప సిటీ మరియు మునిసిపల్ కార్పొరేషన్, కడప టౌన్, సర్వే నెం. కు 30/2బి/1ఎ1, ట్రంక్ రోడ్‌కు దక్షిణం, ఇంటీరియర్ వార్డు నెం. 10 లో పాత డోర్ నెం. 10-372/బి, కొత్త డోర్ నెం. 10-1040కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు : మెహరున్నీసా బేగం ఇల్లు, పడమర: పబ్లిక్ రోడ్, ఉత్తరం: ముస్తఫమలే భాషా ఇల్లు, దక్షిణం: హాజి సుదర్ అక్బర్ సాబ్ పెట్రోల్ బంక్ స్థలం. ఈ స్థలములో కొలతలు తూర్పు నుండి పడమరకు 21 అడుగులు లేదా 6.40 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణంవైపు 20 అడుగులు లేదా 6.10 మీటర్లు, 44.66 చ.గ.లు మరియు అందులో నిర్మించిన మంగళూరు టైల్డ్ గల ఇంటికి కొలతలు తూర్పు నుండి పడమరకు 10 అడుగులు లేదా 3.05 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణంకు 20 లేదా 6.10 మీటర్లు 200 చ.అ.లు విస్తీర్ణము గల స్థలము అన్ని ఫిక్చర్ మరియు సకల సౌకర్యాలు మరియు సదుపాయాలతో గల ఆస్తి.
సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (యస్‌యఫ్‌యల్) అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తరువాత ఏ వ్యక్తికి విక్రయించుట గానీ, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దాని మల్చించుట గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.
తేది :02.06.2023, ప్రదేశం: కడప — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పాఠశాలలు తెరిచిన రోజే విద్యాకానుక కిట్లు


విద్యాకానుక కిట్ల గోడౌన్‌ను పరిశీలిస్తున్న అంబవరం ప్రభాకర్‌రెడ్డి

కడప ఎడ్యుకేషన్: పాఠశాలలు పునః ప్రారంభం రోజే విద్యార్థులందరికీ విద్యాకానుక కిట్లును అందజేస్తామని సమగ్రశిక్ష జిల్లా ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయన్నారు. శుక్రవారం కడపలోని సీఎస్ఐ స్కూల్లో ఏర్పాటు చేసిన స్టాక్ పాయింట్ నుంచి పాఠశాలలకు తరలుతున్న విద్యాకానుక కిట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని పాఠశాలల్లో పాఠశాలలు తెరిచిన రోజే విద్యార్థులకు విద్యాకానుక కిట్లను అందజేస్తామన్నారు. అందుకు అనుగుణంగా జిల్లాలోని ప్రతి మండలం కేంద్రంలో జగనన్న విద్యాకానుక వస్తువులను భద్ర పరిచామని తెలిపారు. జిల్లాలో 2023–24 విద్యా సంవత్సరానికి 1,58, 156 మంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను అందజేయనున్నట్లు తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో విద్యాకానుక కిట్లన్నీ ఆయా మండల కేంద్రాలకు సరఫరా అవుతాయని చెప్పారు. ఎంఈఓ పాలెం నారాయణ మాట్లాడుతూ కడప మండలంలో అత్యధికంగా విద్యార్థులు ఉన్నందున విద్యాకానుకను సకాలంలో అందించేందుకు కమిటీని అప్రమత్తం చేశామన్నారు. కార్యక్రమంలో సీఎంఓ మిట్టా కేశవరెడ్డి, ఏపీఎంఓ దశరథరామిరెడ్డి, విద్యాకానుక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కమలాపురం తహసీల్దార్‌గా అలీఖాన్

కమలాపురం : మండల తహసీల్దార్‌గా పీఎండీ అలీఖాన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లాలో జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా చెన్నూరు తహసీల్దార్‌గా పని చేస్తున్న ఆయన కమలాపురంకు బదిలీపై వచ్చారు. ఇక్కడపని చేస్తున్న ఎంవీ నారాయణ రెడ్డి సీకేదిన్నెకు బదిలీపై వెళ్లారు. అలీఖాన్ మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలు, రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రతి ఒక్కరూ తమ పరిధిలోని సచివాలయాలు, కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మీ స్థాయిలో లేని సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

అపోలో హాస్పిటల్ ఇన్ఫర్మేషన్ సెంటర్
AIMSకు, నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్స్ నుండి విచ్చేయుచున్న సూపర్ స్పెషలిస్ట్(ఆర్థోపెడిక్) కీళ్ళు మరియు ఎముకల వైద్య నిపుణులు
04-06-2023 ఆదివారం మ॥ గం॥ 2-00 నుండి మ॥ 4-00 వరకు



డా॥ వివేకానందరెడ్డి, M.S.(Ortho), FIJR
కీళ్ళ మార్పిడి, ఆర్థోస్కోపిక్ మరియువెన్నెముక శస్త్ర చికిత్స నిపుణులు
అపోలో స్పెషాలిటీ హాస్పిటల్స్- నెల్లూరు

సమస్యలు
నడుము నొప్పులు, సయాటిక డిస్క్, మోకాళ్ళ అరుగుదలకు, భుజం కీలు తొలగిన వాళ్ళకు, కోవిడ్ వల్ల రక్తసరఫరా తగ్గి తుంటి కీళ్ళు నొప్పులకు (ఎవాస్కులర్ నెక్రోసిస్) (AVN HIP) మొ॥ సమస్యలకు ప్రత్యేకంగా చూడబడును.


మోకాలు మరియు తుంటి కీళ్ళ రోబోటిక కీళ్ళ మార్పిడి సదుపాయం కలదు.

గమనిక: పాత రిపోర్టులు ఉన్న యెడల తమ వెంట తప్పక తీసుకొని, మాస్కు ధరించి రావలయును.
అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి.

అరుణాచల ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (AIMS Hospital)
నాగరాజుపేట, మురళి థియేటర్ రోడ్డు, కోటిరెడ్డి సర్కిల్, కడప.
సెల్ : 76589 29944, 73822 66767